

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

# స్టేట్ విజన్

STATE VISION

శనివారం 8-11-2025 పేజీలు : 12

## గిరిజన తండాలకు నిధులు కేటాయించిన మంత్రి పొన్నంకి రుణపడి ఉంటాం



కాంగ్రెస్ నేత,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్

11 పేజీలో...

## తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యార్థి మృతి

-రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలంటూ టిఆర్ఎస్వీ ఆందోళన

12 పేజీలో...

రావులపల్లి గ్రామంలో

## మురుగు నీటి సమస్య తీవ్రం



పోస్ట్ ఆఫీస్, హెల్త్ సబ్ సెంటర్, మినీ బ్యాంకు ఉన్న రోడ్డుపై మురుగు ప్రవాహం

ప్రజలు ఆగ్రహంతో అధికారులు స్పందించాలంటూ డిమాండ్

3 లో...

## ప్రమాదవశత్తు కూలీలతో వస్తున్న ముదిమాణిక్యం ఆటో బోల్తా

-ఒకరి మృతి,మరికొంతమందికి స్వల్ప గాయాలు...

- డ్రైవర్ తోపాటు మరో ఐదుగురికి తప్పిన ప్రమాదం..



చిగురుమామిడి,నవంబర్07 (విజన్ ఆంధ్ర):వాళ్లంతా దినసరి కూలీలు రోజు కూలి చేస్తే తప్ప కుటుంబాలు గడిచే పరిస్థితి లేకపోవడంతో పక్క గ్రామాలకు పత్తి ఏరేందుకు వెల్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు మృతిచెందగా మరికొంతమంది కూలీలకు స్వల్ప గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల వెంకట్ అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో కూలీలను సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకొస్తుండగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లె క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు కుక్కలను తప్పించబోతుండగా ఆటో బోల్తా కొట్టడంతో కట్ల లచ్చవ్వ(65) అనే కూలీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి గురైన ఆటోలో డ్రైవర్ తో సహా ఆరుగురు ప్రయాణిస్తుండగా రేకొండ కనకవ్వతో పాటు పలువురికి స్వల్ప గాయాలయి, త్రుటీలో ప్రాణపాయం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ముదిమాణిక్యం నుండి నిత్యం కూలీలు తీగలగుంట పల్లెకు వెళ్తుంటారు. ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డుపై దాదాపు పది కుక్కలు అడ్డురాగా వాటిని తప్పించబోయే పరిస్థితుల్లో ఆటో ప్రమాదానికి గురైనట్లు ఆటోడ్రైవర్ వెంకట్ వెంకట్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న కోహెడ పోలీసులు అక్కడికి చేరుకొని,మృతదేహానికి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన కూలీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## గృహిణి అదృశ్యం



మల్కాజిగిరి, నవంబర్ 7 విజన్ ఆంధ్ర: ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నేరేడ్ మెట్ రామారావు నగర్ కు చెందిన మోడబోయిన చిన్ని కొండ్రాయుడు భార్య మోడబోయిన శ్రీదేవి (58) హౌస్ వైఫ్. ఈ నెల 6 వ తేదీన సాయంత్రం సుమారు 7:00 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు. బంధువులు, పరిచయస్థుల వద్ద వెతికినా ఫలితం లేదు. అదృశ్యమైన ఆమె వివరాలు..ఎత్తు: 5 అడుగులు 4 అంగుళాలు, తెలుగు మాట్లాడగలదు. తెల్లగా ఉంటుంది. గ్రీన్ కలర్ చీర ధరించి వెళ్లింది. ఆమె కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్ మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## రేషన్ బియ్యంతో పాటు ఆరు కేజీల సంచి ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం

ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపు

9 పేజీలో...

## గ్రామీణ వైద్యుల పై దాడులు తగవు

- ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు సలీం

9 పేజీలో...


## ఉపాధ్యాయుడికి 14 రోజుల రిమాండ్

హనుమకొండ , విజన్ ఆంధ్ర నవంబర్ 07 భీమదేవరపల్లి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న స్టాలిన్‌కు న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించింది. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం ు అసంబర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన భాను తన అల్లుడు స్టాలిన్‌పై ఫిర్యాదు చేసింది. భాను కూతురు ఆఫ్రాజ్, మనమరాలు సిద్దికీపై హత్యాయత్నం చేసిన ఘటనలో కేసు నమోదు చేయగా, విచారణ అనంతరం న్యాయస్థానం స్టాలిన్‌ను 14 రోజుల రిమాండ్‌కు పంపింది.

## చేవెళ్ల బస్సు ప్రమాదం బాధితులకు కవిత పరామర్శ

- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్

చేవెళ్ల,నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధి మిర్జాగూడ సమీపంలో జరిగిన టిప్పర్-ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఆమె, గాయాల తీవ్రత, చికిత్స స్థితిగతులపై వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... 19 మంది మరణం, 40 మందికి పైగా గాయాలు కావడం హృదయ విదారకమని అన్నారు. ప్రమాదంలో మరణించిన వారంతా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారేనని, గాయపడిన వారు కనీసం ఆరు నెలలు చికిత్స అవసరం ఉన్నవారని పేర్కొన్నారు. వీరికి రూ. 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఎన్‌హెచ్-163 రహదారిపై నిర్మాణ లోపాలే ఈ ప్రమాదానికి



7 పేజీలో...

# తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యార్థి మృతి

## -రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలంటూ టిఆర్ఎస్వీ ఆందోళన




బాచుపల్లి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)బీ తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఆత్మహత్య ఘటనకు బాధ్యుడిగా రిజిస్టర్ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావును నిలదీయాలని, ఆయనపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ ప్రాంతంలో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శీను నాయక్ మాట్లాడుతూ, "దళిత, గిరిజన, బహుజన విద్యార్థులపై వివక్ష, ఒత్తిడి పెరుగుతుండగా యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు విధానాలే ఈ విషాదానికి కారణం అన్నారు. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలి" అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆత్మహత్యకు పాల్పడిన బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ మూడవ సంవత్సరం విద్యార్థి పరుశురాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, టిఆర్ఎస్వీ కార్యకర్తలు పాల్గొని "న్యాయం కావాలి %–% హనుమంతరావు రాజీనామా చేయాలి" అంటూ నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో యూనివర్సిటీ పరిపాలన వైఫల్యం బహిర్గతమైందని, ప్రభుత్వం తక్షణమే విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు కోరాయి.




# కారేపల్లిలో ఘనంగా వందేమాతరం వేడుకలు

## -ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

కారేపల్లి,నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో వాడవాడన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపల్ ఎన్ విజయకుమారీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వందేమాతర గేయాన్ని గీతాలాపన చేశారు.అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. వందేమాతరం యొక్క ప్రాముఖ్యతను,విశిష్టతను వివరించారు. స్వాతంత్ర పోరాటంలో ఈ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి, సామాన్యులను సమరయోధులుగా మార్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ.సుధారాణి,శేషు ప్రసాద్,శ్రీనివాస్,వేణు, కవిత,అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# మహానేత కె.ఎం.పాండుకి ఘన నివాళులు




**జీడిమెట్ల పారిశ్రామిక వాడ రూపకర్తగా చిరస్మరణీయుడైన నేతు కుత్బుల్లాపూర్ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడు**

**వారి ఆశయ సాధనలో భాగంగా విద్యా అభివృద్ధి దిశగా కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్పష్టం**

కుత్బుల్లాపూర్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజానాయకుడు దివంగత కె.ఎం.పాండు 7వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. చింతల్ ప్రధాన రహదారిలోని కె.ఎం.పాండు మార్గ్‌లో బాపూ ఘాట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన తనయుడు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ , మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ం "తన జీవితాంతం కుత్బుల్లాపూర్ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడు కె.ఎం.పాండు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ అయిన జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయించిన ఘనత పాండు దే," అని అన్నారు. అంతేకాకుండా "భవిష్యత్ తరాలకు విద్యా అవకాశాలు కల్పించాలన్నదే ఆయన ఆకాంక్ష అని చెప్పారు. నిరుపేదల విద్యా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. అదే ఆలోచనతో ఆయన ఆశయ సాధనలో భాగంగా ఒకేషనల్ కాలేజీ స్థాపించామన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో నేడు ఉన్న అనేక మంది నాయకులు కె.ఎం.పాండు స్ఫూర్తితో పెరిగారు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బుగులోని గుట్టల్లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండా ఆవిష్కరణ



రేగొండ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా సింగరేణి స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు వారి సేవలను అందించారు.అయితే శుక్రవారం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా జాతర ప్రాంగణంలోని స్థంభం చెట్టు దగ్గర భారత్ స్కౌట్స్ ఆండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి డిప్యూటీ పర్సనల్ మేనేజర్ కే. క్రాంతి కుమార్ హాజరు కాగా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి.శ్రావణ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.వారితో ఉన్న సిబ్బంది జెండాకు సెల్యూట్ చేస్తే స్కౌట్స్ ఆండ్ గైడ్స్ గీతాన్ని ఆలాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఘన్పూర్ సీఐ కరుణాకర్ రావు,రేగొండ ఎస్సై కె.రాజేష్,జాతర ఈవో బిల్లా శ్రీనివాస్,జాతర చైర్మన్ గంగుల రమణా రెడ్డి,భారత స్టేట్స్, గైడ్స్ భూపాలపల్లి ఏరియా ఇన్చార్జ్ డి.సంజీవరావు,సింగరేణి నాయకులు వి.శ్రీనివాసరావు,కే. రాజమొగిలి, రేణుక, టి.స్వామి,ఎస్.తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను బాధితులను ఆదుకోవాలి- చాడ వెంకట రెడ్డి

**దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలి**

**దేశానికి కేరళ ఆదర్శం కమ్యూనిస్టు పాలనతో సుపరిపాలన సాధ్యం**

విజన్ ఆంధ్ర నవంబర్ 07 భీమదేవరపల్లి : మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని, ముఖ్యంగా బీమదేవరపల్లి మండలంలో ప్రాణనష్టం, పశు సంపద, పంటలు, ఆస్తులు, రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జరిగిన నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి బాధితులందరికీ సరైన పరిహారం చెల్లించాలని, వరదలతో దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టు పనులను తక్షణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లి గ్రామంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.25 లక్షలు చెల్లించాలని, ఎకరాకు రూ.10 వేల బదులు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని, పశుసంపద నష్టపోయిన వారికి కూడా తగిన నష్టపరిహారం అందించాలన్నారు. ఇళ్లను కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలని, దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తులను ఎదుర్కొనే శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని, పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

**దేశానికి కేరళ ఆదర్శం:**

పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం దేశానికి ఆదర్శమని చాడ వెంకట రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పాలన అంటే సుశాసనం అని కేరళ నిరూపించిందన్నారు. విద్య, వైద్య రంగాల్లోనే కాకుండా పేదరిక నిర్మూలనలో కేరళ ముందంజలో ఉందన్నారు.

**సిపిఐ వందేళ్ల జాతను విజయవంతం చేయండి**

సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్‌జాత జరుగనుందని, పార్టీ, ప్రజా సంఘాలు, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరగనున్న సిపిఐ శతవసంతాల ముగింపు సభ చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. బీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ నుండి ప్రారంభమయ్యే ఈ బస్సు జాత 19వ తేదీన పరకాలలో ముగించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లనుందని వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామచంద్ర రెడ్డి, మండల కార్యదర్శి అదరి రమేష్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి

రేగొండ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) పరకాల మరియు రేగొండ మండలంలో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పాల్గొన్నారు రేగొండ మండల కేంద్రానికి చెందిన బండి రమేష్ కూతురి నూతన ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండల రాజు ఎర్రం సదాశివుడు తూర్పాటి మల్లేష్ నేరెళ్ల శంకర్ కురాకుల చిన్న మల్లయ్య వాకిటి ముత్యం వాకిటి రాజు అఖిల్ సామల ఉపేందర్ సామల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌టిపిసీ రామగుండం 51వ స్థాపన దినోత్సవ వేడుకలు...

## -పర్యావరణ పరిరక్షణకు వృక్షారోపణ కార్యక్రమం

## -చందన్ కుమార్ సామంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్




రామగుండం నవంబర్-07(విజన్ ఆంధ్ర) : దేశానికి విశ్వసనీయ విద్యుత్ సరఫరా చేస్తూ, పర్యావరణ హిత దృక్పథంతో ఐదు దశాబ్దాల విజయయాత్రను పూర్తి చేసిన సందర్భంగా ఎన్‌టిపిసీ రామగుండం 51వ స్థాపన దినోత్సవాన్ని శుక్రవారం పిటిఎస్‌లోని కాకతీయ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.

హెచ్‌ఓపీ/జీఎం నివాస సముదాయం వద్ద ప్రత్యేక వృక్షారోపణ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమం ద్వారా పచ్చని భవిష్యత్తు కోసం ఎన్‌టిపిసీ తీసుకుంటున్న కట్టుబాటు మరోసారి ప్రతిబింబించింది.

ఈ వేడుకలో చీఫ్ గెస్ట్ చందన్ కుమార్ సామంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ %ఉ% టీ), జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కటింగ్, బెలూన్ల విడుదల కార్యక్రమాలు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, యూనియన్లు, సంఘాల ప్రతినిధుల సమక్షంలో జరిగాయి. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా నిర్వహించిన పోటీల బహుమతులను కూడా అందజేశారు.

చందన్ కుమార్ సామంతా మాట్లాడుతూ...ఎన్‌టిపిసీ రామగుండం నిరంతర ప్రగతిని ప్రశంసించారు. ఐదు దశాబ్దాలుగా ఎన్‌టిపిసీ సాధించిన ప్రతిభ, ఆవిష్కరణ, స్థిరత్వం అంశాలను గుర్తుచేశారు. ఉద్యోగుల కృషి, నిబద్ధత, సామాజిక బాధ్యతపట్ల చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు.

తరువాత వోటు ఆఫ్ థాంక్స్, తేలికపాటి అల్పాహారంతో కార్యక్రమం ముగిసింది. అనంతరం ఎన్‌టిపిసీ సిఎమ్‌డి గుర్‌దీప్ సింగ్ నోయిడా నుండి ప్రసారం చేసిన కార్పొరేట్ రైజింగ్ డే ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు.

ఈ వేడుకలు ఎన్‌టిపిసీ రామగుండం సంస్థలోని ఏకతా, అంకితభావం, పర్యావరణ చైతన్యం అనే విలువలను ప్రతిబింబించాయి. నమ్మకం, బాధ్యత, సహనశీలత అనే సంస్థ ప్రామాణిక సూత్రాలను ఈ సందర్భంగా మరొక్కసారి అందరికి స్మరింపజేశాయి.

# వందేమాతర గీతంతో మారుమ్రోగిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్



జీడిమెట్ల, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)బీవందేమాతర గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పోలీస్ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు కలిసి వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. 1875 నవంబర్ 7న బంకిం చంద్ర చటర్జీ తన ప్రసిద్ధ గ్రంథం లి"ఆనందమఠం"లిలో ఈ మహత్తర గేయాన్ని రచించారు. స్వాతంత్ర్య సమర యోధులకు ఆ గేయం దేశభక్తి, త్యాగం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఆ గేయం స్ఫూర్తితోనే భారత స్వాతంత్ర్య పోరాటం ఉధృతమై, వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే తాటిపైకి వచ్చి స్వాతంత్ర్యం సాధించగలిగారు. దేశవ్యాప్తంగా వందేమాతర గేయం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వందేమాతర గేయాన్ని సమూహంగా ఆలపించడం జరిగింది. అదే విధంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కూడా దేశభక్తి వాతావరణంలో పోలీసులు పాల్గొని జాతీయ ఐక్యతకు తమ గౌరవాన్ని చాటారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ %-% "వందేమాతర గేయం మన దేశ చరిత్రలో ఒక ఆత్మస్ఫూర్తి అన్నారు. ఈ గేయం ద్వారా ప్రతి భారతీయుడు దేశం పట్ల ప్రేమను వ్యక్తం చేయాలి" అని పేర్కొన్నారు. దేశభక్తి జ్వాలలు రగిలించిన ఈ కార్యక్రమం ఏకతా స్ఫూర్తిని అలవరచి, పోలీస్ సిబ్బందిలో దేశం పట్ల గౌరవం, సేవాభావాన్ని మరింత బలపరిచింది అని పేర్కొన్నారు. వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీసులు చూపిన ఈ దేశభక్తి ఉత్సాహం అందరికీ ప్రేరణగా నిలిచింది.

# రావులపల్లి గ్రామంలో మురుగు నీటి సమస్య తీవ్రం



తుంగతుర్తి నవంబర్ 7( విజన ఆంధ్ర ) : తుంగతుర్తి మండలంలోని రావులపల్లి గ్రామంలో మురుగు నీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి వచ్చే మురికి కాలువ పూర్తిగా నిండిపోయి, ఆ మురుగు నీరు బొడ్రాయి బజారు దాటుతూ మెయిన్ రోడ్డుపైకి ప్రవహిస్తోంది.

ఈ రహదారిలోనే గ్రామ పోస్ట్ ఆఫీస్, ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్, అలాగే కెనరా బ్యాంకు సహకారంతో నడుస్తున్న మినీ బ్యాంకు ఉన్నాయి. ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు ఈ రహదారిపై నడుస్తూ తమ అవసరాల కోసం వస్తున్నారు. కానీ మురుగు నీరు రోడ్డంతా వ్యాపించడంతో ఉపాధి కూలీలు, వృద్ధాప్య పింఛన్‌దారులు, మహిళలు, విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వం "ఆరోగ్యమే మహాభాగ్యం" అని చెబుతున్న తరుణంలో, అదే రహదారిపై ఉన్న హెల్త్ సబ్ సెంటర్ వద్ద మురుగు నీరు నిల్వ ఉండటం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. దుర్వాసనలు, దోమల సమస్య, చుట్టుపక్కల కాలుష్య వాతావరణం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.గ్రామస్థులు ఆవేదనతో చెబుతున్నారు

"మినీ బ్యాంకు, పోస్ట్ ఆఫీస్, హెల్త్ సెంటర్ ఉన్న ఈ ప్రధాన రహదారి ప్రతిరోజూ వందలాది మంది ఉపయోగించే మార్గం. అయినా గ్రామ సెక్రటరీ, మండల అధికారులు నిమ్మకు నీరు నెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు అని అన్నారుప్రజలు పై అధికారులను వేడుకుంటూ

నిండిపోయిన మురికి కాలువను వెంటనే తీయించి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా అరికట్టాలని కాలువను శుభ్రపరచి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం ప్రభుత్వ ప్రాధాన్యత కావాలి" అని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల విజ్ఞప్తి:

"ప్రతి రోజు వందలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారిని తక్షణమే శుభ్రపరచి, మురుగు నీటి ప్రవాహాన్ని ఆపాలి. అధికారులు ప్రామాణిక చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆందోళనకు దిగుతాం" అని గ్రామస్థులు హెచ్చరించారు.

# వందేమాతరం గేయాలపన




గంభీరావుపేట నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా గంభీరావుపేట మండలంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం రెవెన్యూ కార్యాలయం త పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి,ఎంపీవో సుధాకర్, మహిళా గ్రూప్ సభ్యుల తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతరం 150వ వార్షికోత్సవం




శంకర్పల్లి,నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ): వందేమాతరం 150 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాన్ని ఆలపించిన తరువాత ఎంపీడీఓ గారు ప్రసంగిస్తూ 150 సంవత్సరముల ముందు అన్ని విద్యాసంస్థలలో బ్రిటిషు వారికి సంబంధించిన గీతము పాడేవారు మన దేశానికి సంబంధించిన గీతం వుండాలని వందేమాతరం గీతాన్ని బంకింగ్ చంద్ర చటర్జీ వ్రాసినారు. ఇది స్వాతంత్ర పోరాటమునకు ఎంతో దోహదపడినాది అని స్కూలు విద్యార్థులకు వివరించినారు మరియు విద్యార్థుల బహుమతుల ప్రదానం చేసినారు. వందేమాతరం గీతాలపనలో ఎంపీడీఓ వెంకయ్య , ఎమ్మార్వో సురేష్ బాబు, అందరు ఉద్యోగులు మరియు స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు

### ఈనెల 16న అచ్చంపేట లో జరిగే సామూహిక వివాహాల కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్సీ విజయశాంతిని ఆహ్వానించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ,నిర్వాహకులు

అచ్చంపేట నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలో ఈనెల నవంబర్ 16న జరిగే సామూహిక వివాహల కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సీ విజయశాంతిని ఆహ్వానించారు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మున్సిపల్ పరిధిలో 18వ వార్డు కౌన్సిలర్ అప్పు శివ ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ అచ్చంపేటలో జరిగే సామూహిక వివాహ కార్యక్రమంలో కచ్చితంగా హాజరవుతున్నట్లు తెలిపారని నిర్వాహకులు అప్పు శివ తెలిపారు సామూహిక వివాహల కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకులకు ఉన్నతాధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు ఆయన తెలిపారు గతంలో ఎన్నడు లేని విధంగా పేద వర్గాలకు చెందిన జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు



## వందేమాతరం ఆకృతిలో విద్యార్థుల విన్యాసాలు




బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) నవంబర్ 07 : భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పే వందేమాతరం గీతాలావన బాల్కొండ నియోజకవర్గం లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జోరుగా కొనసాగాయి, ఇందులో భాగంగా బాల్కొండ నియోజక వర్గంలో ని శ్రీ వెంకటేశ్వర మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో, వందేమాతరం గీతం ఆకృతిలో తమ అనురా గాన్ని , తమ జాతీయ స్ఫూర్తిని చాటి చెప్పారు.రోజులు , సంవత్స రాలు గడిచినా ఆబాల గోపాలన్ని ఆహ్లాద పరిచే గీతము ఒక్కటే అదే వందేమాతర గీతం. ఆనాడు స్వాతంత్ర స్ఫూర్తికి చుక్కానిలా నిలిచిన వందేమా తరం గీతం 150 ఏళ్ళు పూర్తయి న సందర్భం గా వివిధ పాఠశాలల్లో విద్యార్థులు తాము నిత్యం వాడే పుస్తకాలు, నోటుబుక్కులు వందేమాతరం గీతము ఆకృతిలో ప్రదర్శించి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కే రామలక్ష్మి, హెడ్మాస్టర్లు సుబ్బారెడ్డి, నరసింహా రెడ్డి లు, రెండు పాఠశాలల ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో ఘనంగా వందేమాతరం గీతం

### కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు......

### 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా.......

బాన్సువాడ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ డివిజన్ లో శు క్రవారం ఘనంగా వందేమాతర గీతం ఆలపించడం జరిగింది. వందేమాతర గీతం రూపొందించబడి 150 సంవత్సరాలు పూర్తి అయిన శుభ సందర్భముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తహసిల్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. అదేవిధంగా నియోజవర్గం లోని బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా, మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ హాస్టల్ లో వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ



కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, తాసిల్దార్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, నసురుల్లాబాద్ తాసిల్దార్ సువర్ణ, డిప్యూటీ తాసిల్దార్ బావయ్య, ఆర్ ఐ వెంకట స్వామి, కార్యాలయ సిబ్బంది తదితర పాల్గొన్నారు.

## మొంథాతుపాన్ ప్రభావంతోదెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పరిశీలించిన ఏఎంసీ చైర్మన్

నేలకొండపల్లి నవంబర్ 7 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండలంలో ఇటీవల వచ్చిన మొంథా తుపాను కారణంగా రైతులు పండించిన వరి పంట పడిపోయి పూర్తిగా దెబ్బతిన్నది.దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో దెబ్బతిన్న పంట నష్టం అంచనా కోసం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి శుక్రవారంనేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటారన్నారు.పంట దెబ్బతిన్న రైతులు ఎవరూ అధైర్య పడవద్దని వారికి భరోసా ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారని



ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వారికి అన్ని రకాలుగా న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన సమయంలో రైతులు వారి పాస్ బుక్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

# లంకలదీపక్ని భారీ మెజారిటీతో గెల్పించండి

### - పాగర్తి సుధాకర్



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ పార్టీ అభ్యర్థి లంకల దీపక్‌కి మద్దతుగా యూసఫ్ గూడలో ఖమ్మం జిల్లాపాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల11వ జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకలదీపక్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవబోతున్నారని అన్నారు, ప్రచారంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి యూసుఫ్ గూడ లో స్థానిక లాండ్రి షాపు లో బట్టలకు ఇస్త్రీ చేసి ఓట్లను అభ్యర్థించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గం అభివృద్ధిలో, ప్రజల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదని ప్రజలు లంకల దీపక్ రెడ్డి గెలిపించడానికి సిద్ధంగా ఉ న్నారని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి అవకాశం రాలేదని.. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే పార్టీ అభ్యర్థి లంకల దీపక్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించా రు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మాజీ జెడ్పీటీసి

బాన్సువాడ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర). జూబ్లీహిల్స్ 35 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా బాన్సువాడ మాజీ జెడ్పీటీసి కొత్త కొండ భాస్కర్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బోరబండ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తు ఓటు వేసి గెలిపించాలని జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, రమేష్ గౌడ్, చైతన్య గౌడ్, అంబర్ సింగ్, నసీం, రహీం తదితరు పాల్గొన్నారు.



# జోర్దార్‌గ కొనసాగోన నిమిషంబ దేవి పూజలు

ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ (నిజామాబాదు) నవంబర్ 07:- కార్తీకమాసం పునస్కరించుకొని నిజామాబాదు జిల్లా బాల్కొండ లో 524 సంవత్సరాలనుండి కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి పూజలు శుక్రవారం రోజు ఘనంగా జరిగాయి.

" అల్లకొండ పురీ రమ్యా నగ్రె:
నవబి రావృతా !
త్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! "

బాల్కొండ లో తొమ్మిది నల్ల రాతి ఏతైనా కొండల మధ్యన శ్రీ నిమి షా%శి%భ ఆలయంలో నవంబర్ మొదటి శుక్రవారం ఉదయం 9:00 అమ్మ వారి అభిషేకం తో పాటు పూజల అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళ మనులు అమ్మ వారికి ఒడి బియ్యలు పసుపు కుంకు మలు సమర్పించు కున్నారు. అనంతరం అమ్మ వారికి మహా నైవేద్యం అనంతరం ప్రతి నెల మొదటి శుక్రవారం వారం అన్న దానంలో భాగంగా నవంబర్ నెల మొదటి శుక్రవారం టోకెన్ నం (64) బ్రహ్మ రౌతు రమాదేవి గంగాధర్,హారిక జగదీశ్వర్, అభినయ్, మనుశ్రీ,



బ్రహ్మ రౌతు మణెమ్మ, నర్సింగ్ రావు, శిరీష, శ్రవణ్ కుమార్, పావనిసుధ, లింబెష్, ప్రణతి నరేష్, సంయుక్త, సాత్విక, సమీక్ష కుటుంబాల వారు అన్న దానం చేసారు.శుక్రవారం వరం రోజు జరిగిన పూజ కార్యక్రమాల్లో ఆదిలాబాద్, జగిత్యాల, నిజామా బాదు, నిర్మల్, జిల్లాల నుండి భక్తులు హాజరై నారని బి. గంగాధర్, చౌదరి, బి. ఆర్. నర్సింగ్ రావు, బి. సత్య నారాయణ తెలియజేసారు.

**ఆలయ నిర్వాహకులకు సన్మానం**

శ్రీ నిమిషంబ దేవి ఆలయానికి 2003 నుండి ఈ రోజు వరకు ప్రతి నెల విద్యుత్ బిల్లులు చెల్లింపులు చేస్తున్న పోలకొండ పద్మ లక్ష్మన్, దివ్య సూర్య ప్రకాష్ కోట గల్లీ నిజామాబాదు వాసారు గత (22) సంవత్సరాల నుండి విద్యుత్ బిల్లులు చెల్లింపులు చేస్తున్న పై దంపతులకు ఆలయం తరపున సన్మానం చేశారు.

**అన్న దానానికి ఖాళీలు**

ఆలయంలో ప్రతి నెల మొదటి శుక్రవారం అన్నదానంలో భాగంగా డిసెంబర్ మొదటి శుక్రవారం తేదీ 5-12-2025 టోకెన్ నెం (65) అన్న దానం చేయడానికి ఖాళీలు ఉన్నాయని అలాగే 2026 జనవరి నుండి డిసెంబర్ వరకు అన్నదానానికి ఖాళీలు ఉన్నా యని భక్తుల కుటుంబాల వారు ఎవరైనా అన్నదానం చేయాలని ఉంటే వెంటనే మీ కుటుంబం పేర్లు గోత్రం తో పాటు కుటుంబం గ్రూప్ ఫోటో ను 9666759297 సెల్ నంబర్ కు ఫోన్ చేసి టోకెన్ నుంబర్ తీసుకొవాలని ఆలయ సేవకులు తెలియ జేసారు.

# పుస్తకాలు చదువుతూ నిరసన



## ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ సభ్యుడు శివ కుమార్

పరిగి, నవంబర్ 07(విజన్ ఆంధ్ర ): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పుస్తకాలు చదువుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువులు రోడ్డుమీద వేసిన ముఖ్యమంత్రి కి కనివిప్పు కలగాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఈ దురాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఫీజ్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయడంలో నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు రోజుల నుండి ఉన్నత విద్యా సంస్థలు బంద్కు పిలుపునిచ్చిన ప్రభుత్వం స్పందించడం లేదని తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను సైతం నియోజకవర్గాలలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వం వీటి పట్ల అలసత్వం చూపించడం వలన వారందరూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, భాను ప్రకాష్, చరణ్, గణేష్, నితిన్, భవాని, వైష్ణవి, సంధ్య పాల్గొన్నారు.

## రామగుండము పోలీస్ కమీషనరేట్‌లో వందేమాతరం గీతాలాపన

**-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

గోదావరిఖని నవంబర్-07(విజన్ ఆంధ్ర) బంకింఛంద్ర చటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో వందేమాతర గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బందితో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వందేమాతరం దేశభక్తి, ఐక్యత, మాతృభూమి పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచింది. జాతీయ సమైక్యతను, ఆత్మగౌరవాన్ని పెంపొందించిన ఈ గీతం మనందరికీ స్ఫూర్తి అని తెలిపారు. ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని దేశభక్తిని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎసఐ లు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐ ల్యాబ్ ద్వారా విద్యా ప్రమాణాల పెంపుకు కృషి...

**-ప్రతి విద్యార్థి రోజుకు కనీసం అరగంట ఏఐ ల్యాబ్ వినియోగించాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, నవంబర్-07(విజన్ ఆంధ్ర) ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏఎక్స్ఎల్ పాఠశాలల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏఎక్స్ఎల్ పాఠశాలలో అవసరమైన మేర అదనంగా కంప్యూటర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా ఏఎక్స్ఎల్ ల్యాబ్ లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ఏఎక్స్ఎల్ ల్యాబ్ లో ప్రతి విద్యార్థి రోజుకు కనీసం అరగంట సమయం గడిపేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఏఎక్స్ఎల్ ల్యాబ్ లో అవసరమైన పరికరాలను పూర్తిస్థాయిలో అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు పెంపు సంబంధించి వాస్తవిక రిపోర్టు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఏఎక్స్ఎల్ ల్యాబ్ లో పిల్లలకు రెగ్యులర్ గా ఇంగ్లీష్, తెలుగు, గణితం పాఠాలు నేర్చుకునేలా చూడాలని అన్నారు. విద్యార్థుల పురోగతి పై పాఠశాలల్లో సమీక్షించుకుంటూ కనీస ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో జరిగే రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయండి



స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): నవంబర్ 28, 29, 30, తేదీల్లో సూర్యాపేట జిల్లాలో జరిగే గీత కార్మికులకు రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయాలని, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం చిల్పూర్ మండల కేంద్రం శేషాద్రి ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం మండల 4వ మహాసభ మండల అధ్యక్ష కార్యదర్శులు ఘనగోని రమేష్ కనకటి రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు రాష్ట్రంలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి. గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల పరిష్కరించుకునేందుకు ఈనెల 28, 29, 30 తేదీల్లో సూర్యాపేటలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం చిల్పూర్ మండల నూతన కమిటీ 22 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యు లు మాచర్ల ప్రవీణ్, మండల నాయకులు భీమండి నారగోని ఎంకన్న, తాడగోని వెంకట రాజేశ్వర్ టిసిఎస్ అధ్యక్షులు కనుకటి రవీందర్ , నాగపూరి చంద్రయ్య, బైరగోని మల్లయ్య, బుర్ర రాజు ,మాచర్ల శ్రీనివాస్, వర్ధకొండ యాదగిరి , రంగురవి ,లింగయ్య నారగోని రాజు, గొల్లపల్లి విష్ణు, మోడం రాజు, తౌటి సునీల్, సంగునూరు రాజు, నారగోని మల్లేశం, నారగోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం

## పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో దేశభక్తి సందేశాలతో వందేమాతరం గానం

పేట్‌బషీరాబాద్, నవంబర్ 7: (విజన్ ఆంధ్ర)బీ దేశభక్తిని మళ్లీ మేల్కొలిపిన జాతీయ గేయం "వందేమాతరం" 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, శుక్రవారం ఉదయం 10 గంటలకు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఘనంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది అందరూ పాల్గొని, దేశమాతకు అంకితభావంతో వందేమాతరం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐ విజయవర్ధన్ మాట్లాడుతూ ు "వందేమాతరం గేయం మన దేశ స్వాతంత్ర్య సమరయోధులలో జ్వాలలు రగిలించిన ప్రేరణా గీతం. దాని 150వ వార్షికోత్సవం మనందరికీ గర్వకారణం" అన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది దేశభక్తి నినాదాలతో పోలీస్ స్టేషన్ ఆవరణను మార్మోగించారు.

# మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందాలి .. ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని మల్లన్న, గండి స్టేషన్ ఘన్ పూర్ రిజర్వాయర్లలో శుక్రవారం ఉచిత చేప పిల్లల్ని రిజర్వాయర్‌లో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది అన్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా ఏటా సుమారు నాలుగు వందల టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుంది. దాదాపు నాలుగు కోట్ల రూపాయల విలువైన చేపలు మార్కెట్లోకి వస్తున్నాయి అని తెలిపారు. మత్స్యకారుల ఆదాయం పెరగడం కోసం చేపలను పెంచడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రస్తుతం రిజర్వాయర్ పరిధిలో 319 మహిళా సంఘాల సభ్యులు, 700 మంది మత్స్యకార సంఘ సభ్యులు, మరో 300 మంది సభ్యత్వం కోసం అప్లై చేసుకున్నారని మొత్తం 1300 మంది మత్స్యకారులు నెలకు పదివేల రూపాయలకు పైగా సంపాదించే స్థాయికి చేరుకోవడం



సంతోషకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఆగస్టు నెలలో చేప పిల్లలను వదిలే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి, చేపల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. నియోజకవర్గంలోని ముదిరాజుల ఆర్థిక అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే ఘనపూర్ పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. అందులో నాలుగు కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. జాతీయ రహదారి పల్లగుట్ట క్రాస్ రోడ్ నుండి గార్లగడ్డ వరకు, జాతీయ రహదారి తాటికొండ క్రాస్ రోడ్ నుండి మల్లన్న గండి వరకు నిర్మించే రెండు రోడ్లతో రవాణా సౌకర్యం పెరుగుతుందన్నారు. రిజర్వాయర్ దగ్గర్లో హరిత హోటల్, బోటింగ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా మారే అవకాశం ఉందని అందుకోసం ప్రయత్నిస్తానని అన్నారు.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ చేపల పెంపకం, మార్కెటింగ్ ద్వారా ఎక్కువమందికి ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయని యువత అధునాతన పద్ధతుల ద్వారా మార్కెటింగ్ చేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులను కోరారు. కార్యక్రమంలో చిల్పూర్ దేవస్థానం చైర్మన్ శ్రీధర్ రావు, మచ్చ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నీల రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నిలగట్టయ్య, ఆర్డీవో వెంకన్న తాసిల్దార్లు వెంకటేశ్వర్లు, విజయ్, డిపిఒ నవీన్, శ్రీనివాస్, రజినీకాంత్ నాయకులు వీ రాజు, నీల సోమన్న, నీల నరసమ్మ, మల్లారెడ్డి, రంజిత్ రెడ్డి, టిఎన్ఎస్ చైర్మన్ నీల నర్సింలు, స్వామి నాయక్, మునిగల వెంకటేశ్వర్లు నీటిపారుదల శాఖ అధికారులు రుద్ర, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, బొమ్మిశెట్టి బాలరాజు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల9న జరిగేనెలనెలాఉచితవైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

## 100 రూపాయలకే బీపీ షుగర్ మందులు

### ఎన్ జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు



నేలకొండపల్లి నవంబర్7 విజన్ ఆంధ్ర ప్రతినిధి ఈనెల 9 వ తేదీన (ఆదివారము) నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 35వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబీబీఎస్, (సీనియర్ ఫిజీషియన్) డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్) డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి (ఇఎన్టి) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నూతన ఎంపీవోగా బాధ్యతలు చేపట్టిన మౌనిక



ముత్తారం,రామగిరి,నవంబర్ 08(విజన్ ఆంధ్ర): రామగిరి మండల పంచాయతీ అధికారిగా గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన ఇష్టవేని మౌనిక శుక్రవారం రామగిరి ఎంపీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు. తాడికల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన మౌనిక బాసరలో ట్రిబుల్ ఐటీ మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేశారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ ఉద్యోగాల వేటలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే గ్రూప్ ఫోర్ లో ప్రతిభ కనబరి 2024 లో ఉద్యోగం పొంది వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం (హైదరాబాద్) లో జూనియర్ అసిస్టెంట్గా గా సంవత్సర కాలం పనిచేశారు. అంతటితో ఆగకుండా ఉన్నత పదవులు అధిరోహించాలని పుస్తకలతో పోటీపడ్డారు. ఇంతలోనే గ్రూప్ 2 లో సత్తా చాటి మళ్లీ ఉద్యోగం సాధించారు. కాగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ద్వారా నియామక పత్రం తీసుకొని రామగిరి ఎంపీవో గా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీఓ ఇష్టవేని మౌనిక ను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి అభినందించారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్



పరిగి, నవంబర్ 07(విజన్ ఆంధ్ర ): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచెర్ల లో వెలసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని శుక్రవారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించన అనంతరం ఆలయ కమిటీ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి బాలా నర్సయ్య, మండల రెవెన్యూ సిబ్బంది, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గేయానికి 150 ఏళ్లు మండల వ్యాప్తంగా సామూహిక గేయాలపన

### వందేమాతర గేయానికి 150 ఏళ్లు

### మండల వ్యాప్తంగా సామూహిక గేయాలపన

ముత్తారం,రామగిరి,నవంబర్ 08(విజన్ ఆంధ్ర) స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం మండలంలోని పలు గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వందేమాతరం సామూహిక గేయాలపన చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో భాగంగా సెంటినరీకాలనీ లోని తెలంగాణ చౌరస్తాలో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా లయన్స్ క్లబ్ ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్,బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశభక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు పాల్గొని, ఏకస్వరంతో వందేమాతరం గేయాన్ని సామూహిక గేయలాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి భారతీయుడు జాతీయ భావాలతో నిండిపోవాలని, వందేమాతరం అంటే తల్లికి వందనం అనే అర్థం అన్నారు. ఆ స్ఫూర్తితో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారని వారి త్యాగాలను స్మరించుకోవడం మన కర్తవ్యం అని గుర్తు చేశారు. నేటి యువత మంచి భవిష్యత్తు నిర్మాణానికి బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు. వందేమాతరం కార్యక్రమం దేశభక్తి గీతాలతో ఉత్సాహంగా సాగి విజయవంతంగా ముగిసింది. భద్రతా ఏర్పాట్లను రామగిరి ఏఎస్ఐ స్వామి, కానిస్టేబుల్ కుమార్ స్వామి, మదనయ్య పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్,క్లబ్ కార్యదర్శి అబు కేశవరెడ్డి, వాణి స్కూల్ పి.టి. తిరుపతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బర్ల శ్రీనివాస్, మెరుగు శ్రీకాంత్, రంజిత్, రవీందర్, దేవదాసు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు మాట్లాడిన గణపురం సిఐ

రేగొండ నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర) సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ రేగొండ. గోరికొత్తపల్లి మండలాల ఎన్జీవో కోమల ఆధ్వర్యంలో రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారులో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర తిరుమలగిరిలో ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించడానికి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణపురం సీఐ కర్ణాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామాలలో బాల్యవివాహాలు జరిగినట్లయితే స్థానిక పోలీసు వారికి తెలియజేయాలని అదేవిధంగా బాలికల అక్రమ రవాణా జరిగినట్లయితే దానికి పాల్పడిన వారిని మరియు వారికి సహకరించిన వారికి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రేగొండ ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# వందేమాతర గేయానికి 150 ఏళ్లు..

### బోడుప్పల్ మున్సిపల్ లో ఘనంగా కార్యక్రమం...

బోడుప్పల్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన వందేమాతర గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గురువారం ఘనంగా వేడుకలు జరిగాయి.

ఈ సందర్భంగా కమిషనర్ ఏ శైలజ మున్సిపల్ సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కమిషనర్ శైలజ గారు మాట్లాడుతూ

స్వాతంత్ర పోరాటంలో బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన ఆనందమఠ్ నవలలోని వందేమాతర గేయం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులకు ఉత్తేజాన్ని నింపింది. వారి త్యాగాలు, ధైర్యసాహసాలు మనందరికీ స్ఫూర్తిదాయకం. మున్సిపల్ సిబ్బంది కూడా అదే స్ఫూర్తితో నిజాయితీ, నిబద్ధతతో తమ కర్తవ్యాలను నిర్వర్తించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యాంసుందర్ రావు,సీనియర్ అసిస్టెంట్ సంగీత,జాన్ పాల్,అడ్వకెట్ అర్జున్ రావు, మున్సిపల్ సిబ్బంది, అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్

కోరుట్ల ఆర్సీ, అక్టోబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు (ఎబిజెఎఫ్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర కార్యవర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు.

# హనున్యశ్రీ నూతనఫలవస్త్రఅలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

రేగొండ,నవంబర్ 7(విజన్ ఆంధ్ర):రేగొండ మండల కేంద్రానికి చెందిన బండి శ్వేత రమేష్ గౌడ్ దంపతుల కూతురు చిన్నారి హనున్య శ్రీ నూతన వస్త్ర ఫల అలంకరణ వేడుకల్లో పలు పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు బండి శ్వేత-రమేష్ దంపతుల ప్రథమ పుత్రిక హనున్యశ్రీ నూతన ఫల వస్త్రలంకరణ వేడుకలు బంధుమిత్రుల సమక్షంలో జరగగా భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. హనన్య శ్రీ వేడుకలకు బండి రమేష్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు మైస భిక్షపతి, బండి సాయిలు గౌడ్, గౌడ సంఘం పెద్దమనుషులు తడుక మల్లేష్ గౌడ్, పాడేటి సుదర్శన్ గౌడ్, మోటపోతుల సంతోష్ గౌడ్, తడుక సతీష్ గౌడ్, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల



నరసయ్య,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండల రాజు ఎర్రం సదాశివుడు తూర్పాటి మల్లేష్ నేరెళ్ల శంకర్ కురాకుల చిన్న మల్లయ్య వాకిటి ముత్యం వాకిటి రాజు అఖిల్ సామల ఉపేందర్ సామల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తానూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ



తానూర్, నవంబర్ 07(విజన్ ఆంధ్ర):మండల కేంద్రమైన తానూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా మాధ్యమిక విద్యాధికారి పరుశురాం ఆకస్మికంగా తనిఖీ చేశారు, కళాశాలలో కెమెరాల పనితీరు, తరగతుల నిర్వహణ, సిలబస్, సైన్స్ ప్రాక్టికల్స్ గురించి విద్యార్థులను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు కళాశాలకు విధిగా రావాలని, హాజరు శాతాన్ని పెంచుకోవాలని సూచించారు, యుడైస్ లో విద్యార్థి నమోదు ఎస్ఎస్ సీ మెమో ప్రకారంగా ఆధార్లో ఉండాలని లేని ఎడల మార్పు చేసుకోవాలని సూచించారు, కళాశాల రికార్డులను తనిఖీ చేశారు, వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాలలో బంకింగ్ చంద్ర ఛటర్జీ గురించి గుర్తు చేసుకొని వందేమాతర గీతాలాపన చేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

## మద్యానికి బానిసై మనస్తాపానికి గురైనట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణ

పేట్ బషీరాబాద్ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) :పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ అపార్ట్‌మెంట్‌లో విషాదం చోటుచేసుకుంది. ఏ-బ్లాక్ 205 ఫ్లాట్‌లో నివసిస్తున్న పడాల శివకుమార్ (31) అనే యువకుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్‌షీట్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తండ్రి పడాల సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ు శుక్రవారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో ఆయన భార్యతో కలిసి పైప్‌లైన్ రోడ్ వద్ద ఉన్న కూరగాయల షాపుకు వెళ్లగా, ఆ సమయంలో శివకుమార్ ఇంట్లో ఒక్కడే ఉన్నాడు. అనంతరం వారు ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, కుమారుడు ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఉన్నట్లు గమనించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, శివకుమార్ వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తూ, గత కొంతకాలంగా మద్యం వ్యసనానికి బానిసై, ఒంటరిగా ఉండే స్వభావం కలిగిన వ్యక్తి అని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో



మానసిక ఆవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు. కాగా పడాల కుటుంబం సుమారు 38 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నర్సాపూర్ నుండి వచ్చి, పేట్ బషీరాబాద్ పరిధిలో స్థిరపడి జీవనం కొనసాగిస్తు ఉన్నారు. మృతుడికి ఒక అన్న ఉన్నాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వందేమాతరం గీతం 150 ఏళ్ళు అయిన సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో గీతాలాపన

## వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

వేములవాడ రూరల్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్ళు పూర్తయిన ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల తో కలిసి ముకుమ్మడిగా గీతాలాపన చేయటం జరిగింది అని అనంతరం విద్యార్థుల కు పళ్ళు పంపిణీ చేయటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి అని, బంకిమ్ చంద్ర చటర్జీ 1875 లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చింది అని. "వందే మాతరం" అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించింది



అని,ఈ గీతం భారత జాతీయోద్యమానికి ఆత్మగా నిలిచింది అని. ఇది కేవలం ఒక పాట కాదు ఇది దేశప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు వెంకటేష్, శ్రీనివాస్,సతీష్, ఆరిఫ్,రమేష్,లహరి ప్రియ, వినయ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్

కోరుట్ల ఆర్సీ, అక్టోబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు (ఎబిజెఎఫ్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర కార్యవర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు.


## నేడు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నార్నూర్, నవంబర్ 07(విజన్ ఆంధ్ర ) ఇవ్వాల మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శుక్రవారం తెలిపారు. నార్నూర్ మండల కేంద్రంలోని 33 / 11 కెవి సబ్ స్టేషన్ లైన్ లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం బాధితులకు కవిత పరామర్శ

...మొదటి పేజీ తరువాయి...

ప్రధాన కారణమని కవిత అన్నారు. రహదారి ఇరువైపులా కుంగిపోవడం వల్ల వాహనాలు మధ్యభాగంలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. హైదరాబాద్%-%బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు కేటాయించి, టెండర్లు పూర్తి అయ్యి సంవత్సరాలు గడిచినా పనులు నిలిచిపోయాయని విమర్శించారు. పర్యావరణ ప్రేమికులు వృక్షాల సంరక్షణ పేరుతో వేసిన కేసులను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహించిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రహదారి విస్తరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దారిలో ఇప్పటికే మూడు వందల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ప్రతి సారి ప్రమాదం తర్వాత ప్రజలు రోడ్డుపై ధర్నాలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం కనీస స్పందన చూపడం లేదని విమర్శించారు. తాండూరులో రోడ్డు విస్తరణ కోసం ధర్నా చేసిన 30 మందిపై కేసులు నమోదు చేయడం అన్యాయం అని ఆమె అన్నారు. ప్రజల బాధను అర్థం చేసుకోవాల్సిన బదులు వారిపైనే కేసులు పెట్టడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు. ఆ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని, రహదారి విస్తరణ పనులు వెంటనే ప్రారంభించి, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం, గాయపడిన వారికి పది లక్షల సహాయం అందించాలని కవిత స్పష్టం చేశారు.



## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని...

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్కెట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.7 లక్షల ఆర్థిక సాయం



చేవెళ్ల,నవంబర్ 07 (ప్రజా విజన్) : మీర్జాగూడ బస్సు ప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ ధర్మమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఈ నెల 3వ తేదీన జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా షెడం తాలూకా బానూర్ గ్రామానికి చెందిన నాగమణి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసింది. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాదయ్య బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రాణం కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాలేకపోయినా వారి కుటుంబానికి అండగా ఉండేలా ప్రభుత్వం సానుభూతి సూచకంగా సహాయం అందించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యాదయ్య బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం బస్ డిపో క్రాస్ రోడ్డులోనే పున ప్రతిష్టించాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మహ్మదపుర్ గ్రామంలో నిజాం నవాబుల పాలనను ఎదిరించి రజాకార్ల రాక్షసుల నుండి ప్రజలను విముక్తి అసువులు బాసిన అమరజీవి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహాన్ని 2012 సంవత్సరంలో అప్పటి మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి నేతృత్వంలో అప్పటి ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,ప్రస్తుత హుస్నాబాద్ నుంచి ప్రాతినిధ్యం చేస్తున్న మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ అప్పుడు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్న సందర్భంగా అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లి ఏడావిదిగా డిపో క్రాస్ లోనే పునప్రతిష్టించాలని హుస్నాబాద్ పురపాలక సంఘం కమిషనర్ తాటి మల్లికార్జున్ కు శుక్రవారం రోజున సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు.వెంటనే అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం గతంలో సిద్దిపేట రోడ్డులోగల ఆర్టిసి బస్ డిపో



క్రాస్ రోడ్డులో వెంటనే అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం తిరిగి పున ప్రతిష్టించాలని పురపాలక సంఘం కమిషనర్ ను చాడ వెంకటరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీరు సత్యనారాయణ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్,అయిలేని సంజివరెడ్డి, పోదిల కుమారస్వామి,బత్తుల బాబు,అయిలేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ లలో ప్లాస్టిక్ బదులు స్టీల్ వస్తువులనే వాడాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫంక్షన్ హాల్ యజమానులకు శుభకార్యాలు నిర్వహించే నిర్వాహకులకు పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఫంక్షన్ హాల్ లో ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని, మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, స్టీల్ వస్తువులను వాడకపోతే ఫంక్షన్ హాల్ నిర్వహాలకు జరిమాన పదివేల రూపాయల లేదా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016, మున్సిపల్ చట్టం 2019 మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు క్యాస




రావ్ు, లక్ష్మారెడ్డి,బి.రాజయ్య దేవేందర్ రెడ్డి,బత్తిని మహేందర్,కనకయ్య,క్రిస్టయ్య, సమత,జవాన్ లు సారయ్య,ప్రభాకర్ పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు తూతూ మంత్రంగా దాడులు

-ఏకపక్షంగా విజిలెన్స్ అధికారుల దాడులు... ?

-అక్రమ కనెక్షన్ల చేసి పట్టుబడ్డ వారిలో కొందరిపైనే కేసులు.

-విద్యుత్ విజిలెన్స్ అధికారులను వివరణ అడగగా పొంతలేని సమాధానాలు.

-అధికారులకు ఇవ్వాలని డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు నిజమేనా...?



అనంతగిరి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకొని గుట్టపై మైనింగ్ చేస్తున్న వారిపై జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ కొందరిని వదిలేసినట్లు విశ్వసినీ సమాచారం. ప్రభుత్వ ఖజానా గండి కొడుతూ అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసిన వారికి అంతర్గతంగా విద్యుత్ అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం . తూతూ ?మంత్రంగా దాడులు చేస్తూ అధికారుల్ను ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ విద్యుత్ కనెక్షన్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అక్రమ కనెక్షన్లపై అధికారుల చేసిన దాడుల్లో దొరికిన వారిలో కొందరిపై కేసు నమోదు చేయకుండా వదిలేయడంపై పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఏకపక్షంగా అధికారులు వ్యవహరించడం తీరు పలు విమర్శలు వెటల్లవెత్తుతున్నాయి. సంబంధిత అధికారులను చరవాణి సహాయంతో కేసు నమోదు విషయమై వివరణ అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడం విషయాన్ని గోప్యంగా ఉంచమని విద్యుత్ అధికారులు తెలుపడం గమనార్హం.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

### తుంగతుర్తిలో విద్యార్థుల జాతీయ ర్యాలీతో ఘనంగా వేడుకలు

తుంగతుర్తి, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): భారత జాతీయ గేయమైన “వందేమాతరం” రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తుంగతుర్తి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలతో భారీ ర్యాలీను మెయిన్ రోడ్డుపై నిర్వహించారు. ర్యాలీ అనంతరం గాంధీ బొమ్మ వద్ద సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశభక్తి నినాదాలతో మారుమోగిన ఈ ర్యాలీకి ప్రజలు చప్పట్లతో స్పందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ “వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి, సామాన్య ప్రజలను స్వాతంత్ర సమరయోధులుగా మార్చిందని. ఈ గేయాన్ని బంకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న



రచించారని అప్పటి నుంచి ఇది దేశభక్తికి ప్రతీకగా నిలిచింది’’ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్, జిల్లా పరిషత్ తుంగతుర్తి వ్యాయామ ఉపాధ్యాయుడు యాకయ్య, శ్రీ విద్యా భారతి పాఠశాల ఉపాధ్యాయులు అంబటి రమేష్, సురేష్, స్థానిక ఎస్సై ఆర్. క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలతో పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపిస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# రేషన్ బియ్యంతో పాటు ఆరు కేజీల సంచి ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం

## ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : తెలంగాణలో ప్రజల సౌకర్యార్థం ప్రజా ప్రభుత్వం సన్న బియ్యంతో పాటు చేతి సంచిలను ప్రతి రేషన్ కార్డ్ దారునికి ఆరు కేజీల సంచి ఉచితంగా అందిస్తున్నది. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో అందరికీ సన్న బియ్యం ఇవ్వడం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత కొన్ని నెలల కింద ప్రజా పంపిణీ వ్యవస్థ అయినా బియ్యం పథకాన్ని పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి ప్రతి పేదవాడికి ఉచితంగా సన్నబియ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అయితే ప్రతి మారుమూల పల్లెలో పట్టణంలో ప్రజలందరూ పేదవారు అట్టడుగు వర్గాలు బలహీనవర్గాలు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నం తినేలా ఉచిత బియ్యం పథకాన్ని రాష్ట్రమంతా అమలు చేస్తున్నారు.అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మరో అడుగు ముందుకేసి రేషన్ దుకాణాలలో సన్న బియ్యంతో పాటు ఆరు కేజీల బరువు కలిగిన ఒక ఉచిత సంచిని ప్రతి కార్డుదారునికి అందించడం జరుగుతుందని కేడం లింగమూర్తి పేర్కొన్నారు. కావున ప్రజలందరూ తమ రేషన్ కార్డు యొక్క ప్రింటింగ్ రేషన్ బియ్యం వెళ్లడానికి పోయినప్పుడు తీసుకెళ్లి ఉచిత సంచిని తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు తెలిపారు.ప్లాస్టిక్ కవర్ల వాడకూడదని దానికి బదులు ఈ సంచి మహిళలకు చాలా ఉపయోగకరమని కూరగాయలు వివిధ రకాల వస్తువులను మార్కెట్ కి వెళ్ళినప్పుడు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం రాష్ట్రమంతా ఉంటుందన్నారు.కాబట్టి ప్రతి రేషన్ డీలర్ కచ్చితంగా ప్రతి రేషన్ కార్డ్ దారుణకి ఉచిత సంచిని అందజేయాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

# ఆయిల్ పామ్ తోటలు సాగు చేసేలా రైతు లను ప్రోత్సహించాలి

## - జిల్లా ఉద్యాన అధికారి టీ నాగయ్య




కోదాడ, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) : పాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులను వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే విదంగా ప్రోత్సహించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగలనాగయ్య, జిల్లా కోపరేటివ్ అధికారి పి ప్రవీణ్ కుమార్ లు అన్నారు.. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ రైతు వేదికలో పిఏసిఎస్ కార్యదర్శులకు ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులకు నిర్వహించిన అవగాహనా సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు సంఘం పరిధిలో 100 ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేసే విదంగా రైతులను గుర్తించి సంబంధిత అధికారులకు జాబితా అందజేయాలన్నారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తే ప్రభుత్వం ద్వారా మొక్కలను, డ్రిప్ రాయుతి,తోటల పెంపకనికి పెట్టుబడి నిమిత్తం ఎకరాకు 4200/ రూపాయలు నగదు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పరిగణలోకి తీసుకొని సంబంధిత అధికారులు రైతులను ఆయిల్ పామ్ తోటలు సాగు చేసే విదంగా క్షేత్ర స్థాయి లో పని చేయాలన్నారు. అందుకు వ్యవసాయ, ఉద్యాన, పి ఏ సి ఎస్ అధికారులు ప్రయత్నం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో కోదాడ పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సాంకేతిక ఉద్యాన అధికారి ముత్తినేని మహేష్,కోదాడ, హుజుర్నగర్ డివిజన్ ఉద్యాన అధికారులు, పి అనిత, ఎల్ ప్రదీప్తి, అసిస్టెంట్ రిజిస్టర్లు కే పద్మజ ఎం రాంబాయి, మండల వ్యవసాయ అధికారిని రజని, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ లు జె హరీష్, శశి కుమార్, ఏ ఈ ఓ సల్మా, హెచ్ ఈ ఓ లు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, ఇస్మాయిల్, అనిల్, ఫీల్డ్ ఆఫీసర్ల వెంకట్, సాయి, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల పై దాడులు తగవు

## - ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు సలీం




కల్లూరు,సెప్టెంబర్07(విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లాలో గ్రామీణ వైద్యులపై దాడులు,ఆరోపణలు తగువని నిరంతరం ప్రజల మధ్యన జీవిస్తూ ప్రజల ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ సేవలు అందించే ఏకైక వైద్యుడు ఆర్ఎంపి అని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీల సంఘం అధ్యక్షుడు సలీం అన్నారు.

శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీలోని ఆర్ఎంపీల సంఘం గ్రామీణ వైద్యులు, గ్రామీణ వైద్యులపై దాడులు ఆపండి నిత్యం ప్రజలలో ఉండి ప్రజలకు రాత్రనకా పగలనకా ఎండనక వాననక పేద ప్రజలకు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో ప్రధమ చికిత్స నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం సూచించారు గురువారం కల్లూరు పట్టణంలో జరిగిన సేవా సంఘం ప్రధమ మండల మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిదని వారు తెలిపారు పట్టణాల్లోని ప్రవేట్ హాస్పిటల్స్ కు ప్రజలకు అనుసంధానంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వారి యొక్క తోడ్పాటు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు కల్లూరు మండల అధ్యక్షులు మత్తి గోపాల్ అధ్యక్షతన జరిగిన ప్రధమ మహాసభలో వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధరిశెట్టి లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల లాలేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజబోయిన ప్రసాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు రొంటే రామలింగం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి సత్యనారాయణ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు మరీదు పుల్లారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుప్పతీ ఆదినారాయణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేశవపట్నం వెంకటేశ్వర్లు జిల్లా ప్రచార కార్యదర్శి బెల్లంకొండ చిన్న భాస్కర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద రాము జిల్లా కోశాధికారి గన్నవరపు రాజా చారి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదం హృదయవిదారకం

## - మృతుల కుటుంబాలకు అత్తిలి జగన్నాథ్ రెడ్డి సానుభూతి

చేవెళ్ల,నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధి మిర్జగూడ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని సామాజిక సేవకుడు అత్తిలి జగన్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... తాండూర్ డిపో ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో చోటుచేసుకున్న ఈ భయానక ఘటనలో 20 మంది ప్రయాణికులు మృత్యువాత పడడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబాలకు దేవుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరానికి పరిసర ప్రాంతంగానే ఉన్నప్పటికీ, చేవెళ్లలో అభివృద్ధి పేరుగానీ, రోడ్డు సదుపాయాలుగానీ తగినన్ని లేకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా రహదారి పనులను శీఘ్రం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు



కారేపల్లి,నవంబర్ 7(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండలం గిద్దెవారి గూడెంకు చెందిన సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్ భార్య దేగల ధనలక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గు పోసి,శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయబడతాయని, ఈ విషయంలో ఎవరు అధైర్యపడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజులతో పాటు,నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్,మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు,ఎండి హనీఫ్, దేగల వెంకన్న, బుజ్జి బాబు,గోసి వెంకట కృష్ణ, సీటు మల్లేష్,తెల్లగర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


# కృష్ణమ్మకు హారతి ఇచ్చిన అర్చకులు

హుజూర్ నగర్ నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) : శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి.

కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

సాయంత్రం దేవాలయ అర్చకులచే రాజ్యలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన,

కృష్ణా హారతి తదుపరి తదుపరి పూజా పూజా కార్యక్రమములు జరిగినవి. మధ్యాహ్నం దేవాలయం అన్నదానంలో 110 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.



# చేయి చేయి కలుపుదాం గంజాయి మహమ్మారిని తరుముదాం..

## డి.ఎస్.పి చంద్రబాను పిలుపు..



ఇల్లందు, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పోలీస్ వారి ఆధ్వర్యంలో చేయి చేయి కలుపుదాం గంజాయి వంటి మత్తు పదార్థాలను తరుముదాం అనే నినాదంతో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిస్పి చంద్రబాను మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలు వినియోగించి తప్పుదోవ పడుతున్నారని, తల్లిదండ్రులు వారిపై ఉంచుకున్న ఆశలను వమ్ము చేస్తున్నారని, వారిని చైతన్యపరిచి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడిచే దిశగా మార్పు తేవాలి అనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం ఇల్లందు పోలీసు వారి ఆధ్వర్యంలో టూ కిరణ్ కార్యక్రమం చేపట్టామని, ఈ కార్యక్రమానికి యువత తోపాటు ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల నిర్మూలనకు బాధ్యత గా తోడ్పాటు చేయాలని వెల్లడించారు. ఈ టు కిరణ్ కార్యక్రమాన్నిస్థానిక జెకె కాలనీ సింగరేణి గ్రౌండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐలు తాటిపాముల సురేష్,బత్తుల సత్యనారాయణ ,ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి ,హసీనా, నాగుల్ మీరా, సూర్యం ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు..



## - విద్యార్థుల్లో దేశభక్తి నింపాలి : సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి

చేవెళ్ల,నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): వందేమాతరం దేశభక్తి ప్రతీక అని ప్రతి విద్యార్థిలో దేశప్రేమ స్ఫూర్తిని రగిలించేది ఈ గీతమేనాని మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గొప్ప పాత్ర పోషించిందని ఈ తరం పిల్లలు దేశ చరిత్రను తెలుసుకొని, జాతి పట్ల గౌరవభావంతో ఎదగాలని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి అన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని వార్డు సమీపంలో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో వందేమాతర గేయాన్ని ఘనంగా ఆలపించారు. విద్యార్థులు సమూహగానంగా వందేమాతరం పాడి దేశభక్తి తీరును ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశ భక్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ పతాకానికి వందనం చేస్తూ దేశం కోసం త్యాగం చేసిన మహానుభావులను స్మరించారు. పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. అనంతరం దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# సిద్ధార్థ హై స్కూల్లో జాతీయ గీతం వందే మాతరం 150 సంవత్సరాల సంబరాలు

మేడిపల్లి / భీమారం, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ) : భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో జాతీయ గీతం "వందే మాతరం" 150 సంవత్సరాల సందర్భంగా విద్యార్థులు దేశభక్తి ఉత్సాహంతో, సాంస్కృతిక వైభవంతో స్కూల్ ప్రాంగణం మొత్తం "వందే మాతరం" స్వరాలతో మారుమ్రోగింది. విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో దేశభక్తి నినాదాలతో ఆవరణాన్ని ప్రతిధ్వనింపజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు వందేమాతరం గీతం చరిత్ర, దానిని రచించిన బంకిమ్ చంద్ర చటర్జీ త్యాగస్ఫూర్తి, ఆ గీతం ద్వారా వెలుగు లోకి వచ్చిన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గురించి ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ పల్లికొండ గణేష్ మాట్లాడుతూ "వందే మాతరం కేవలం ఒక గీతం కాదు, అది మన దేశ హృదయ స్పందన, తల్లి భూమి పట్ల గౌరవం, దేశ పట్ల ప్రేమ, త్యాగస్ఫూర్తి మన పిల్లలలో కలిగించడమే ఈ వేడుక యొక్క ఉద్దేశ్యం" అని అన్నారు. అలాగే



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతీ విద్యార్థి తన చదువులోనే కాదు, తన దేశం కోసం కూడా ఆలోచించాలి. దేశభక్తి అంటే కేవలం గీతం పాడడం కాదు, మన భారత మాతకు గౌరవం చూపే ప్రతి చిన్న చర్య కూడా దేశ సేవే" అని అన్నారు. చివరగా విద్యార్థులందరూ జాతీయ గీతం పాడుతూ "జై హింద్" నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

# సంజపూర్ దాడి కేసులో ఐదుగురు అరెస్ట్ పరారీలో ఒకరు

## నిందితుల వద్ద నుంచి బైకులు, సెల్‌ఫోన్లు, ఆయుధాలు స్వాధీనం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), నవంబర్ 5: సంజపూర్ గ్రామానికి చెందిన గుర్రపు జంగయ్య, అతని భార్య అలివేలు, కొడుకు పరమేష్‌లను చంపాలని ఉద్దేశ్యంతో దాడి చేసిన కేసులో కల్వకుర్తి పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న ఆరుగురు నిందితుల్లో ఐదుగురిని కల్వకుర్తి సీఐ బి. నాగార్జున పట్టుకొని రిమాండ్‌కు పంపారు. అరెస్ట్ అయినవారిలో దొడ్ల శివ (చెరుకూరు గ్రామం, వెల్దండ మండలం), దొడ్ల ప్రశాంత్ (చెరుకూరు గ్రామం, వెల్దండ మండలం), గంగాపురి రామకృష్ణ (వెల్దండ గ్రామం), సుభాష్ (వెల్దండ గ్రామం), గుండ్ల నరేశ్ (వెల్దండ గ్రామం). వీరి వద్ద నుండి రెండు బైకులు, ఐదు సెల్‌ఫోన్లు, కొట్టడానికి ఉపయోగించిన కర్రలు, గొడ్డలి, పార వంటి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



ఇంకా ఒక నిందితుడు గుండ్లపల్లి వెంకటేష్ పరారీలో ఉండగా, అతడిని పట్టుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

# 32 వ రోజు కొనసాగిన అయ్యప్ప స్వాములు అన్నదానం



## -58 రోజుల పాటు నిత్యం కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం
## -దాతలు సహకరించాలి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు

అనంతగిరి, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) : అనంతగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మినీ శబరిమల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 32 వ రోజు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి దాతలుగా ఖానాపురం వాస్తవ్యులు, గింజుపల్లి సురేష్ గురుస్వామి కృష్ణవేణి దంపతులు వ్యవహరించినారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన 450 మంది స్వాములు అన్న ప్రసాద వితరణ బిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, ఆశీర్వాదం, కిరణ్, పి నరసింహారావు, ఐ, వెంకటేశ్వర్లు తదితరులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మహిళా ప్రపంచ కప్ గెలవడం చరిత్రాత్మకం

## మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్
## మహిళా ప్రపంచం కప్ గెలిచినా టీమ్ లో ఉండడం నా అదృష్టం శ్రీచరణి

హుజూర్ నగర్ నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) భారత మహిళల క్రికెట్ జట్టు ఇటీవల గెలుచుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 విజేతల్లో కీలక సభ్యురాలైన ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ శ్రీచరణి భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ను శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వారు మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన ఈ ఇద్దరు క్రికెటర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి శ్రీ నారా లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

అదేవిదంగా ఈ కార్యక్రమం నకు మీట్ అండ్ గ్రీటింగ్స్ తెలియజేయడానికి ఎస్ ఆర్ ఎమ్ సంకల్ప స్కూల్ యాజమాన్యం వారికి ఆహ్వానం అందగా స్కూల్ తరుపున హుజుర్నగర్ వాస్తవ్యులు అయినా విద్యార్థుల మహిళా క్రికెటర్ లకు శాలువా పూల బోకే లతో



సన్మానం చేసి తదుపరి మహిళ ప్రపంచ కప్ గెలవడం గురించి మరియు వారి సక్సెస్ గురించి విద్యార్థుల పలు ప్రశ్నలు వేస్తూ దానికి వారు పిల్లలకు పలు ఆశక్తికరమైన సమాధానాలు ఇస్తూ పిల్లలకు ఇంటర్వ్యూ ఇచ్చే అవకాశం కల్పించడం గొప్ప విషయం గా వారు భావిస్తూ విద్యార్థుల మిక్కిలి ఆనందాన్ని వ్యక్త పరిచరని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం తెలియజేసింది. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ కేశినేని శ్రీదేవి, హెవెన్స్ ప్రిన్సిపాల్ శ్రీవాణి మరియు హుజుర్నగర్ కు చెందిన విద్యార్థులు స్వాషిన్ రాథోడ్,కృతిక సాయి , నీదిత ,దిశ్విత ,సిరి చందన, అవంతిక లక్ష్మి దీక్షిత మరియు ఇతర పిల్లలు పాల్గొన్నారు.

# 150ఏళ్ల వందేమాతరానికి వందనం

## విద్యార్థులకుసైబర్ క్రైమ్, డ్రగ్స్ పైఅవగాహన కల్పించిన నేలకొండపల్లి ఎస్ ఐ పి సంతోష్





నేలకొండపల్లి నవంబర్7 విజన్ ఆంధ్ర ప్రతినిధి : మన జాతీయ గీతం వందేమాతరాన్ని రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక గౌతమి హైస్కూల్లో ఎస్ఐ పి సంతోష్, సిబ్బంది, విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం గీతం ఉద్యమ చైతన్యాన్ని, స్ఫూర్తిని రగిలించింది అన్నారు. స్వాతంత్రోద్యమంలో స్ఫూర్తి నింపిన జాతీయ గేయం గొప్పతనం గురించి విద్యార్థులకు ఆయన తెలిపారు. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి హై స్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు నిధులు కేటాయించిన మంత్రి పొన్నంకి రుణపడి ఉంటాం

## కాంగ్రెస్ నేత,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన తండాలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని భారీగా నిధులు కేటాయించినందుకు నియోజకవర్గంలోని గిరిజన సమాజమంతా రుణపడి ఉంటుందని,గిరిజన తండాలను అభివృద్ధివైపు తీసుకెళుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కి శుక్రవారం రోజున ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ధరావత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని అనుసంధానం కాని గిరిజన తండాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ 24 కోట్ల 80 లక్షల రూపాయలు నిధులను 13 బిటి రోడ్ల నిర్మాణం కోసం కేటాయించారని,ఈ రోడ్లు నిర్మాణం అయితే నియోజకవర్గంలో ఉన్న ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం ఉంటుందని,హుస్నాబాద్ లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న పొన్నం ప్రభాకర్ కి గిరిజనుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.కొన్ని దశాబ్దాలుగా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన తండ వాసులకు ఈ నిధులు మంజూరు చేయడంతో గిరిజనుల ఎన్నో ఏళ్ల కల నిజం నిజమవుతుందని తిరిపతి నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గిరిజనుల కోసం నిరంతరం పాటు పడుతున్న పొన్నం ప్రభాకర్ ను రాబోయే ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గిరిజనుల గెలిపించుకుంటామని గిరిజన సమాజమంతా ఆయన వెంబడి ఉంటామన్నారు.రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన మంత్రికి గిరిజనులం స్వయంగా కలిసి తమ ఆనందాన్ని పంచుకుంటామన్నారు.

# డాక్టర్ బొల్లి ఐలయ్యకు హీరో సుమన్ చేతుల మీదుగా ఘన సన్మానం

- జాతీయస్థాయిలో కరాటే లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఐలయ్య..
- ఐలయ్య ను అభినందించిన హీరో సుమన్..



చిగురుమామిడి,నవంబర్07 (విజన్ ఆంధ్ర):ప్రముఖ కరాటే మాస్టర్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో రాణిస్తున్న తరుణంలో ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానం జరిగింది.కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ కు హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం చాలా సంతోషంగా ఉందని వారి అభిమానులు చెబుతున్నారు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం ఇండోర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ విజయవంతంగా జరగడంలో ఐలయ్య ముఖ్య పాత్ర పోషించారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ చీఫ్ గెస్ట్ గా కరీంనగర్ కు హాజరయ్యారు.ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి వారిని జాతీయస్థాయిలో రాణించేలా ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని,ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వారి అభిమానులు,సన్నిహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ టోర్నమెంట్ లో టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా శ్రీనివాస్,ప్రవీణ్,వసంత్ కుమార్, రాజిరెడ్డి,సురభి వేణుగోపాల్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన కరాటే మాస్టర్లు బండారుపల్లి రమేష్,దెంచనోజు భానుతేజ,నాయకపు రవితేజ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకామాక్షి సమేత ఏకామ్రనాథ స్వామి నవగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం

## ప్రజలపై దయ సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)బీ కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్యనగర్‌లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. గత రెండు రోజులుగా ఋత్వికులు నిర్వహించిన మహా కుంభాభిషేకాల అనంతరం శుక్రవారం ప్రత్యేక కార్యక్రమంగా నవగ్రహాల ప్రతిష్ఠాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ స్వామివారిని, నవగ్రహాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, “అతి మహిమాన్వితమైన శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ స్వామి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలన్నారు. సమాజ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, సుఖశాంతుల కోసం ఈ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాణిక్యనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యుడు సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కె.బి.ఆర్. ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీవాసులు విశేషంగా పాల్గొన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పూర్వకంగా జరిగిన ఈ మహోత్సవం స్థానిక ప్రజల్లో భక్తి ఉత్సాహాన్ని నింపింది.

# జగద్గిరిగుట్టను గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుదాం

## సిపిఐ పిలుపు

## మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విస్తృత స్థాయి ప్రజా ఉద్యమానికి శ్రీకారం



జగద్గిరిగుట్ట, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): యువత భవిష్యత్తును రక్షించడమే లక్ష్యంగా, జగద్గిరిగుట్ట ప్రాంతాన్ని గంజాయి రహిత ప్రాంతంగా మార్చే దిశగా సిపిఐ శ్రేణులు కట్టుబడికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కరపత్రం విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ‚ “మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తూ సమాజ శాంతి భద్రతలకు ముప్పుగా మారుతున్నాయి అన్నారు. ఈ ప్రమాదాన్ని అరికట్టడం మనందరి బాధ్యత” అని చెప్పారు. ప్రజలు, బస్తీ కమిటీలు, యువత, మహిళలు కలిసి ఐక్యంగా ముందుకు వస్తేనే ఈ దుష్టచక్రాన్ని అడ్డుకోవచ్చని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి కె. స్వామిలు, సీనియర్ నాయకుడు ఏసు రత్నం మాట్లాడుతూ ‚ “జగద్గిరిగుట్టలో మాదకద్రవ్యాల వ్యాపారం అరికట్టే వరకు పట్టు పట్టు విడవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి బస్తీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, నేర మూలాలను నిర్వీర్యం చేయాలి” అన్నారు. ఈ నెల 11న జగద్గిరిగుట్టలో అన్ని వర్గాల ప్రజలతో పాటు రాజకీయ పార్టీలు, సంఘాలు, యువజన నాయకులతో కలిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. రేపటినుంచి ఆహ్వాన కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు సిపిఐ నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సదానందం, దుర్గయ్య, కె. వెంకటేష్, సహదేవ్ రెడ్డి, యువజన నాయకులు కీర్తి, జంబు, చంద్రకాంత్, నారాయణ మేస్త్రి, మైనారిటీ నాయకుడు హమీద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# నకిలీ డాక్టర్‌కు జిల్లా వైద్యాధికారుల అండ....!!




**క్లినిక్ సీజ్ చేస్తే.... మరోచోట వైద్యం...!!**

**రెండు చోట్లా నకిలీ డాక్టర్ యధేచ్ఛగా దందా...**

**బోడుప్పల్, చిలుకానగర్ ఘటనల్లో నకిలీ వ్యక్తి ఒక్కరే..**

**డబ్బుల కక్కుర్తి తో అతనికే వత్తాసు పలుకుతున్న వైద్య అధికారులు..!!**

**ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహం**

**వైద్యాధికారులపై నిరసనల వెల్లువ..!**

**పోలీసు కేసులు అయినా...చర్యలుంటాయా..?**

బోడుప్పల్ /ఉప్పల్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజా ఆరోగ్య భద్రతను పూర్తిగా పక్కన పెట్టి లాభాల కోసమే వ్యవహరిస్తున్న మేడ్చల్ జిల్లా ఆరోగ్య శాఖపై విమర్శల జ్వాలలు తీవ్రంగా రగులుతున్నాయి. ప్రజల ప్రాణాలతో ఆటలాడుతూ నకిలీ వైద్యం కొనసాగిస్తున్నా, అధికార యంత్రాంగం మాత్రం మౌనంగా వ్యవహరించడం ప్రజల్లో అనుమానాలను రేకిత్తిస్తోంది.

ప్రజల "ప్రాణాలతో మాకేంటి%ొ% డబ్బు వస్తే చాలు%ొ%" అనే దుర్మార్గపు అవినీతి వైద్య అధికారుల అనుమతితో నకిలీ వైద్యుల రాజ్యం సాగిపోతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి నిదర్శనమే చింతకింది బాలసిద్ధులు అనే నకిలీ డాక్టర్ వ్యవహారం. ఈ వ్యక్తి రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో (ఉప్పల్, మేడిపల్లి) అలోపతీ వైద్యం చేస్తూ ఇప్పటికే కేసులు నమోదు అయినప్పటికీ, జిల్లా వైద్యాధికారులు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

ఇటీవల బోడుప్పల్‌లో వెలుగుచూసిన నకిలీ వైద్యుల వ్యవహారం ప్రజల్ని షాక్‌కు గురిచేసిన విషయం తెలిసిందే. ఇంకా ఆ సంఘటన పట్ల ప్రజల కోపం చల్లారకముందే, చిలుకానగర్‌లోని మరో క్లినిక్" పేరిట అదే వ్యక్తి తిరిగి అలోపతీ వైద్యం చేస్తూ పట్టుబడటం, ఆరోగ్యశాఖ నిర్లక్ష్యాన్ని మరోసారి బహిర్గతం చేసింది. ప్రజల ప్రాణాల కంటే అవినీతి, లంచాలకే ప్రాధాన్యం ఇస్తున్న అధికారులు ఎవరి రక్షణలో ఉన్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. "ప్రజా ఆరోగ్య రక్షణకు బాధ్యులైన జిల్లా వైద్యాధికారులు నకిలీ డాక్టర్‌కు ఆశ్రయం ఇస్తే, ఎవరిని నమ్మాలి?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బాలసిద్ధులు అనే వ్యక్తి అర్హతలు లేకుండా మందులు రాయడం, ఇంజక్షన్లు ఇవ్వడం, చిన్న పిల్లలకు చికిత్స చేయడం వంటి ఘటనలు వెలుగుచూసినా కూడా అధికారులు మౌనంగా ఉండడం వల్ల ప్రజలు ఆగ్రహావేశంతో మండిపడుతున్నారు.

"ఒకసారి కాదు, రెండోసారి పట్టుబడ్డ నకిలీ డాక్టర్‌పై కూడా చర్యలు తీసుకోకపోవడం అంటే అవినీతి రక్షణలోనే ఆయన ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది" అని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి, నకిలీ డాక్టర్‌నే కాదు, అతనికి అండగా నిలుస్తున్న ఆరోగ్యశాఖ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**రెండు కేసులు – చర్యలు శూన్యం**

మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ముందే కేసు ఉండగానే, ఇప్పుడు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు అయింది. ఇలా వరుసగా నేరాలు జరుగుతున్నా, జిల్లా వైద్యాధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం ప్రజల్లో అనుమానాలను రేకెత్తిస్తోంది.

"నకిలీ డాక్టర్లకు ఎవరు వెన్నుదన్నుగా ఉన్నారు...?" అన్న ప్రశ్నలు ఎగసిపడుతున్నాయి.

**విమర్శల పాలవుతున్న వైద్యాధికారులు....**

ఒకే వ్యక్తి రెండు చోట్లా పట్టుబడ్డా, అధికారులపై ఎలాంటి చర్యలు లేవు అంటే%ొ% వైద్యాధికారులే సైలెంట్ గా ఇందులో బాగస్వాములా... ? అని ప్రజలలో అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలకంటే కాసులు ముఖ్యం అయ్యాయా...? పోలీసులు పని చేస్తున్నారు కానీ, ఆరోగ్య శాఖ మాత్రం మూగబోయిందా...?" అంటూ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి : ప్రజా సంఘాలు**

ఈ వ్యవహారంపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్వయంగా విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేశారు.

"ప్రాణాలతో ఆటలాడిన నకిలీ డాక్టర్ కంటే, చర్యలు తీసుకోని జిల్లా వైద్యాధికారులే పెద్ద నేరస్తులని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు కారణమైన వారందరిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పేన్నులు పంపిణీ

### ప్రముఖ సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) విద్యార్థులకు చేయూత కార్యక్రమం లో భాగంగా...ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని బెల్లూరి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణి చేసిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి. అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన మౌనిష్ రెడ్డి కి గ్రామస్తులు గుస్సాడి నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు గౌసుద్దీన్, నరేందర్ పాఠశాల చైర్మన్ సంటిబాయి, మాజీ ఎంపిటిసి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్, గ్రామస్తులు మోహన్ రెడ్డి, ప్రవీణ్, అభి, రఘు, కిష్ణ తదితరులు ఉన్నారు.

# హాలో ఆదివాసీ చలో ఉట్నూర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) చట్ట బద్దత లేని లంబాడ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న చలో ఉట్నూర్ బహిరంగ సభ ను విజయవంతం చెయ్యాలని... శుక్రవారం ఇంద్రవెల్లి మండలం తుమ్మగూడలో వాల్ పోస్టర్ లను విడుదల చేసిన ఆదిలాబాద్ జిల్లా మేడి మెస్రం దుర్గు ఆదివాసీ నాయకులు

ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదం తో గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తూన్నా ఆదివాసీ నాయకులు వలస వచ్చిన లంబాలను

%ూ% జాబితా నుండి తొలిగించాలనే ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగ సభకు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఆదివాసులు పెద్ద మొత్తం లో ఆదివాసీ ప్రజలు తరలి రావాలి అని తెలియచేస్తున్నాము. ఆదిలాబాద్ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ గా పేరు పొందింది అలాంటిది ఉట్నూర్ సభకు భారీ నుంచి అతి భారీగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయగలరు. ఈ సభకు




అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు కలిసి పని చేయాలనీ ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము

ఈ కార్యక్రమంలోతుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూర్క బాపూరావ్,జే ఏ వై ఎస్ రాష్ట్ర ఆధ్యక్షులు ఆడ హన్మతు, తుడుం దెబ్బ ఇంద్రవెల్లి మండల ఆధ్యక్షులు పూర్క చిత్రు తుడుం దెబ్బ ఇంద్రవెల్లి గౌరవ అధ్యక్షులు జూగ్నక్ భరత్,

కోరెంగ యెశ్వంత్ రావ్ మహారాజ్,కుంరం దేవురావ్ మహారాజ్,విద్యార్థి సంగం జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు కనక గమేష్,

తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు సోయం వినోద్, కుంరం భీంరావ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.....

## తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యార్థి మృతి -రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలంటూ టిఆర్ఎస్వీ ఆందోళన

బాచుపల్లి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)బీ తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఆత్మహత్య ఘటనకు బాధ్యుడిగా రిజిస్టర్ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావును నిలదీయాలని, ఆయనపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ ప్రాంతంలో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా



నిర్వహించారు. ఈ సందర్భంగా శీను నాయక్ మాట్లాడుతూ, "దళిత, గిరిజన, బహుజన విద్యార్థులపై వివక్ష, ఒత్తిడి పెరుగుతుండగా యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు విధానాలే ఈ విషాదానికి కారణం అన్నారు. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలి" అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆత్మహత్యకు పాల్పడిన బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ మూడవ సంవత్సరం విద్యార్థి పరుశురాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, టిఆర్ఎస్వీ కార్యకర్తలు పాల్గొని "న్యాయం కావాలి %–% హనుమంతరావు రాజీనామా చేయాలి" అంటూ నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో యూనివర్సిటీ పరిపాలన వైఫల్యం బహిర్గతమైందని, ప్రభుత్వం తక్షణమే విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు కోరాయి.